ప్రజారక్షణ ప్రాంతీయం

మంగళవారం 3-11-2026 పేజీలు : 4



ఎల్.ఎల్.బి విద్యార్థిని చంద్రకళ ఆత్మహత్య పై సమగ్ర విచారణ జరిపించాలి

ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో ఆదివారం శాతవాహన యూనివర్సిటీ ఎల్.ఎల్.బి విద్యార్థిని చంద్రకళ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది, వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ,సమగ్ర విచారణ జరిపించాలి అని మార్చురీ గది ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు బత్తుల రాజు మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ ఎల్.ఎల్.బి విద్యార్థిని చంద్రకళ ఆత్మహత్యకు తన గదిలో ఉరివేసుకొని పాల్పడడం అనుమానాస్పదంగా ఉందని వారు అన్నారు. ఈ మృతి పట్ల తీవ్ర అనుమానాలు ఉన్నాయని యూనివర్సిటీ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండటమే ముఖ్య కారణంగా కనబడుతుంది విధుల్లో ఉండవలసిన కేర్ టేకర్ మరియు వార్డెన్లు నిర్లక్ష్యంగా ఉండడం ద్వారా ఈ ఘటన జరిగిందని వారు అన్నారు దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ గారు విధుల్లో ఉన్న వారిని తొలగించాలి మరియు అలాంటి ఘటన జరగడానికి గల కారణాలు ఇంకా వేరే ఏమైనా ఉన్నాయా అని దానిపైన సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.

మిగతా 2లో...



బీజేపీ పాలకవర్గ అవినీతి ఆరోపణలపై బండి సంజయ్ సమాధానం చెప్పాలి

రూ.100 కోట్ల నిధుల ఖర్చుపై సమగ్ర విచారణ జరిపించాలి

బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్

ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ నగరపాలక సంస్థలో బీజేపీ పాలకవర్గానికి చెందిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లపై వస్తున్న అవినీతి ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు. నగరంలో జరుగుతున్న పరిణామాలపై సమగ్ర విచారణ జరిపించి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.సోమవారం కరీంనగర్‌లోని మంకమ్మతోటలో ఉన్న మీకోసం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చల్ల హరిశంకర్ మాట్లాడుతూ.. బీజేపీ పాలకవర్గ సభ్యులు అవినీతికి పాల్పడితే బ్లాక్‌లిస్టులో పెడతానని స్వయంగా బండి సంజయ్ వ్యాఖ్యానించడం ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. పాలకవర్గ సభ్యులు అవినీతికి పాల్పడకపోతే అలాంటి హెచ్చరికలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత కార్పొరేటర్లను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా? లేక నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తారా? అని నిలదీశారు.

మిగతా 3లో...



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి..

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజగోపాల్ రావు వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు లక్ష్మీదేవిపల్లి, బూరుగుపల్లి, నారాయణపూర్ సబ్ సెంటర్లను ఆయన సందర్శించి వైద్య సేవలను, సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని హాజరు రిజిస్టర్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, ఎన్‌సీడీ రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్‌ను తనిఖీ చేశారు.

మిగతా 2లో...

ఎల్.ఎల్.బి విద్యార్థిని చంద్రకళ ఆత్మహత్య పై సమగ్ర విచారణ జరిపించాలి



ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో ఆదివారం శాతవాహన యూనివర్సిటీ ఎల్.ఎల్.బి విద్యార్థిని చంద్రకళ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది, వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ,సమగ్ర విచారణ జరిపించాలి అని మార్చురీ గది ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు బత్తుల రాజు మాట్లాడుతూ శాతవాహన యూనివర్సిటీ ఎల్.ఎల్.బి విద్యార్థిని చంద్రకళ ఆత్మహత్యకు తన గదిలో ఉరివేసుకొని పాల్పడడం అనుమానాస్పదంగా ఉందని వారు అన్నారు. ఈ మృతి పట్ల తీవ్ర అనుమానాలు ఉన్నాయని యూనివర్సిటీ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండటమే ముఖ్య కారణంగా కనబడుతుంది విధుల్లో ఉండవలసిన కేర్ టేకర్ మరియు వార్డెన్లు నిర్లక్ష్యంగా ఉండడం ద్వారా ఈ ఘటన జరిగిందని వారు అన్నారు దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ గారు విధుల్లో ఉన్న వారిని తొలగించాలి మరియు అలాంటి ఘటన జరగడానికి గల కారణాలు ఇంకా వేరే ఏమైనా ఉన్నాయా అని దానిపైన సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహకారం అందించాలని మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు దానికి స్పందించిన వీసీ ఉమేష్ కుమార్ గారు మూడు లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించారు మరియు వారి ఖర్చులకు భరిస్తామని కూడా హామీ ఇచ్చారు దానితోపాటు యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ లో వారి కుటుంబంలో నుండి ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా అని వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఈ ఘటనకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా ఉన్నత అధికారులు యూనివర్సిటీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాయి , రిషి, పిడిఎస్యు నాయకులు యోగేందర్ శివ ,నరేష్,మారుతి.. తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు



ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి..

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజగోపాల్ రావు వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు లక్ష్మీదేవిపల్లి, బూరుగుపల్లి, నారాయణపూర్ సబ్ సెంటర్లను ఆయన సందర్శించి వైద్య సేవలను, సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని హాజరు రిజిస్టర్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, ఎన్సీడీ రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్ను తనిఖీ చేశారు. చిన్నారులకు అందించే వ్యాధి నిరోధక టీకాల నిల్వ కోసం ఏర్పాటు చేసిన ఐఎల్ఆర్ను, రోజువారీ ఉష్ణోగ్రత నమోదు రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడుతూ గ్రామస్థాయిలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ స్థాయిలో సర్పంచ్, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శి కలిసి ప్రతి వారం సమావేశం నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ సమావేశాల్లో జ్వర సర్వే, వైద్య శిబిరాల నిర్వహణ, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించే అంశాలపై చర్చించాలని సూచించారు.జ్వర సంబంధిత నమూనాలను టీ-హబ్కు క్రమం తప్పకుండా పంపించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ముందుగానే వైద్య శిబిరాల తేదీలు, నిర్వహించే ప్రదేశాలను ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత, తాగునీటి వనరుల రక్షణ, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాము కాటు, కుక్కకాటుకు సంబంధించిన మందులను ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని స్పష్టం చేశారు.వైద్య సిబ్బంది సెలవులు అవసరమైనప్పుడు ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, అభా కార్డుల నమోదును మరింత పెంచాలని తెలిపారు. 13 సంవత్సరాలు పైబడిన వారికి ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద నిర్వహించే వైద్య శిబిరాల్లో స్క్రీనింగ్ చేపట్టి, అవసరమైన వారికి రీ-స్క్రీనింగ్ నిర్వహిస్తూ నిరంతరం ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు.అలాగే 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్పీవీ వ్యాక్సినేషన్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సౌమ్యతో పాటు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నూతన ఓట్ల నమోదు



శేరిలింగంపల్లి /ప్రజారక్షణ ప్రతినిధి:

నల్లగండ్ల డివిజన్లోని గుల్మోహర్ పార్క్ లో డబుల్ బెడ్రూమ్ అపార్ట్మెంట్స్లో నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు నమోదు నూతన ఓట్ల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన పట్టభద్రుల నుంచి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటు దరఖాస్తులను స్వీకరించి, దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి అక్నాలెడ్జ్మెంట్ కాపీలను అందజేయడం జరిగింది.అదేవిధంగా, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఈ అపార్ట్మెంట్లలో నివసిస్తున్న వారికి ఓటు చిరునామా మార్పు చేయడంతో పాటు, అర్హులైన వారికి నూతన ఓట్ల నమోదు ప్రక్రియను కూడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిషోర్, లక్ష్మీ నరసింహ, బొర్ర రాజు, లింగం, బాబు, ఎస్తేర్ రాణి, మంజు రాయుడు, శంకర్, దామోదర్, రామస్వామి, మహేష్, సాయి, విఠల్, రవికుమార్, అరుణ్, శ్రీకాంత్, నరేష్, లోకేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోపన్పల్లి బస్తీ దావఖానాలో నర్సులు కొరత

అవస్థలు పడుతున్న రోగులు

ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చిన రాగం హరిశంకర్ ప్రసాద్



శేరిలింగంపల్లి /ప్రజారక్షణ ప్రతినిధి:

నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపన్పల్లి వీకర్ సెక్షన్లో ఉన్న బస్తీ దవాఖానాలో వైద్యులు, నర్సులు అందుబాటులో లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని రాజు ముదిరాజ్, రాజు నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన రాగం హరి శంకర్ యాదవ్ బస్తీ దవాఖానాను సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సంబంధిత ఎం.ఓ తో ఫోన్లో మాట్లాడి, బస్తీ దవాఖానాకు వైద్యులు, నర్సులను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించి, గోపన్పల్లి బస్తీ దవాఖానాలో వెంటనే వైద్యులు, నర్సులను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజు ముదిరాజ్, రాణి,మల్లేష్ ముదిరాజ్,ములగిరి సత్యనారి,శ్రీకాంత్,తిరుపతమ్మ, సుశీల,లక్ష్మమ్మ,శివయ్య,అప్సర్, రమేశ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి సతీష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్



శేరిలింగంపల్లి /ప్రజారక్షణ ప్రతినిధి:
శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ జన్మదినం సందర్భంగా నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసిహృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రవికుమార్, శ్రీకాంత్, అరుణ్, నరేష్, లోకేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ పంచాయతీలో అవినీతి ఆరోపణలు

సర్పంచ్, కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

మోర్తాడ్
ముప్కాల్ గ్రామపంచాయతీలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో ముప్కాల్ సర్పంచ్ కొమ్ముల సాయవ్వతో పాటు పలువురు సిబ్బందికి జిల్లా ఉన్నతాధికారులు సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. సర్పంచ్ భర్త కొమ్ముల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి దివ్య, ఎంపీడబ్ల్యూ సిబ్బంది రాజారెడ్డి, గతంలో ఇక్కడ కార్యదర్శిగా పనిచేసి బదిలీపై వెళ్లిన మల్లేష్ యాదవ్‌లకు నోటీసులు అందినట్లు తెలిసింది.

వరుస ఫిర్యాదులతో స్పందన..
ముప్కాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గత కొంతకాలంగా అవినీతి జరుగుతోందంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో), డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్పీవో)లకు పలుమార్లు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత వ్యక్తులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. నోటీసులకు సంబంధిత అధికారులు, సిబ్బంది ఇచ్చే వివరణ ఆధారంగా తదుపరి చర్యలు ఉండే అవకాశం ఉంది..

అమరుల ఇంట సంక్షేమ దీపం

- గ్రీవెన్స్ అర్జీదారులకు 'ఎస్పీ' అభయం!

జగిత్యాల
విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ సిబ్బంది కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకోవడంతో పాటు, ఠాణాల గడప తొక్కిన సామాన్యుడికి సత్వర న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ స్పష్టం చేశారు. జిల్లాలో కర్తవ్య నిర్వహణ చేస్తూ వివిధ కారణాలతో మృతిచెందిన హోంగార్డులు సుబ్బరాజు శంకరయ్యల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి అండగా ఉంటుందని కొండంత భరోసానిచ్చారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ పథకాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు ఎలాంటి జాప్యం లేకుండా బాధిత కుటుంబాలకు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తమ కష్టకాలంలో ప్రత్యేక చొరవ చూపి ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ఎస్పీ అశోక్ కుమార్ కు మరణించిన హోంగార్డుల కుటుంబీకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ అర్జీదారుల గోడును ప్రత్యక్షంగా ఆలకించారు.

బీజేపీ పాలకవర్గ అవినీతి ఆరోపణలపై బండి సంజయ్ సమాధానం చెప్పాలి

రూ.100 కోట్ల నిధుల ఖర్చుపై సమగ్ర విచారణ జరిపించాలి

బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్



ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి
కరీంనగర్ నగరపాలక సంస్థలో బీజేపీ పాలకవర్గానికి చెందిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లపై వస్తున్న అవినీతి ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు. నగరంలో జరుగుతున్న పరిణామాలపై సమగ్ర విచారణ జరిపించి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.సోమవారం కరీంనగర్‌లోని మంకమ్మతోటలో ఉన్న మీకోసం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చల్ల హరిశంకర్ మాట్లాడుతూ.. బీజేపీ పాలకవర్గ సభ్యులు అవినీతికి పాల్పడితే బ్లాక్‌లిస్టులో పెడతానని స్వయంగా బండి సంజయ్ వ్యాఖ్యానించడం ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. పాలకవర్గ సభ్యులు అవినీతికి పాల్పడకపోతే అలాంటి హెచ్చరికలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత కార్పొరేటర్లను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా? లేక నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తారా? అని నిలదీశారు.

రూ.100 కోట్ల నిధులపై లెక్కలు చెప్పాలి

నగరపాలక సంస్థ జనరల్ ఫండ్, యూఏడీఎఫ్ నిధులు కలిపి సుమారు రూ.100 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించిన అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. శంకుస్థాపనలు, కొబ్బరికాయలు కొట్టడం వరకే కార్యక్రమాలు పరిమితమవుతున్నాయని, అనంతరం పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. నిధుల కేటాయింపులు, పనుల పురోగతి, బిల్లుల చెల్లింపులపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టర్లను విచారిస్తే వాస్తవాలు వెలుగులోకి

నగరపాలక సంస్థలో కాంట్రాక్టర్లకు పనులు కేటాయించడం, బిల్లులు చెల్లించడం వంటి అంశాల్లో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై విచారణ జరగాలని కోరారు. పనులు పొందేందుకు కాంట్రాక్టర్లు కమీషన్లు చెల్లించాల్సి వస్తోందన్న ఆరోపణలపైనా అధికారులు దృష్టి సారించాలని అన్నారు. కాంట్రాక్టర్లను నేరుగా విచారిస్తే ఎవరు కమీషన్లు అడుగుతున్నారు? కాంట్రాక్టుల కేటాయింపులో ఎలాంటి అక్రమాలు జరుగుతున్నాయి? అనే విషయాలు బయటపడతాయని పేర్కొన్నారు.

భవన నిర్మాణ అనుమతులపై విచారణ జరపాలి

గత ఎనిమిది నెలల 15 రోజులుగా నగరంలో జారీ చేసిన భవన నిర్మాణ అనుమతుల వివరాలను సేకరించి విచారణ జరపాలని బండి సంజయ్‌కు సూచించారు. బీజేపీ కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లలో భవన నిర్మాణాలు చేపట్టే యజమానుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. అనుమతులు పొందిన భవన యజమానులను నేరుగా విచారిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు.

ఆడియో, వీడియో ఆధారాలతో ప్రమాణానికి సిద్ధం

తాము చేస్తున్న ఆరోపణలకు సంబంధించి ఆడియో, వీడియో రికార్డులతో పాటు ఆధారాలు తమ వద్ద ఉన్నాయని చల్ల హరిశంకర్ వెల్లడించారు. ఆ ఆధారాలతో మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మీడియా సమక్షంలో ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. బండి సంజయ్ కూడా ఈ సవాల్‌కు సిద్ధమా? అని ప్రశ్నించారు. తాము చేసిన ఆరోపణలను నిరూపించలేకపోతే బహిరంగంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు.

ఆధారాలు బయటపెట్టకముందే విచారణ జరిపించాలి

తాము ఆధారాలు బయటపెట్టిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే విచారణకు ఆదేశించి నిజానిజాలు తేల్చాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని నిర్ధారణ అయితే సంబంధిత కార్పొరేటర్లను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తమ వద్ద ఉన్న ఆధారాలు బయటపెట్టిన రోజు బండి సంజయ్ నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వస్తుందని వ్యాఖ్యానించారు.నగర ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై ఉందని, అవినీతి ఆరోపణలపై స్పష్టమైన సమాధానం చెప్పాలని చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అనూప్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ఆరె రవి, చేతి చంద్రశేఖర్, తొంటి రాజేందర్, రాజ్‌కుమార్, బండ శ్రీకాంత్, యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, పార్టీ సీనియర్ నాయకులు కలర్ సత్తన్న, మిడిదొడ్డి నవీన్, సత్తినేని శ్రీనివాస్, నాగుల కిరణ్, సైఫ్, ఇర్ఫాన్, విజ్ఞాన్ శ్రీనివాస్, సాయి, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంలోని చట్టాలను తెలుసుకోవాలి

జగిత్యాల
జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సామాజిక సేవా కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొల్లపెల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దిగంబరం, కానిస్టేబుల్ లు రవి, లింగంపల్లి తిరుపతి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంత వారు బీ.ఆర్.అంబేద్కర్ దేశాని కి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

కోరుట్ల నియోజకవర్గంలో ప్రజారోగ్య వ్యవస్థను నిర్వీర్యం చేసినకల్వకుంట్ల కుటుంబం

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు





కోరుట్ల

కోరుట్ల నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్యే ఆయన తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఇద్దరు ప్రజారోగ్య వ్యవస్థను నిర్వీర్యం చేశారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను సోమవారం సందర్శించి ఆసుపత్రి వైద్య బృందం సిబ్బంది రోగులతో మాట్లాడారు .అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆసుపత్రులకు స్థానిక ఎమ్మెల్యే చైర్మన్గా ఉంటారని కోరుట్ల నియోజకవర్గంలో గతంలో తండ్రి ఇప్పుడు కొడుకు బాధ్యత రహితంగా వ్యవహరించి పేద ప్రజలకు సరైన వైద్యం అందకుండా సైంధవ పాత్ర పోషించారని పేదలకు అన్యాయం చేశారని అన్నారు .ప్రభుత్వ ఆసుపత్రిని 2023 ఎన్నికల సందర్భంగా నిర్మాణం పూర్తి చేయకుండానే హడావిడిగా ప్రారంభించారని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ నియోజకవర్గం పట్ల ఏమాత్రం అవగాహన లేదని అభివృద్ధి అనే పదం కల్వకుంట్లకుటుంబం డిక్షనరీలో లేదని కేవలం చుట్టపు చూపుగా నియోజకవర్గానికి వచ్చి ప్రచారం కోసం నాలుగు మాటలు మాట్లాడి తిరిగి హైదరాబాద్ వెళ్తాడు అని అన్నారు. గతంలో బుగ్గారం నియోజకవర్గం శాసనసభ్యులుగా ఉన్న దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు హయాంలో అభివృద్ధి చేశామని ఆ తర్వాత రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ సమయంలోనే ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారని టీఆర్ఎస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గం తిరోగమన దిశగా వెనక్కి వెళ్లిందని కృష్ణారావు విమర్శించారు .పట్టణంలో ఉన్న ఆసుపత్రిలో భి ఆరెస్ అధికారం లో ఉన్నప్పుడు కేవలం 7గురు డాక్టర్ లు ఉండగా కాంగ్రెస్ అధికారం లోకివచ్చాక 13ని నియమించమని అప్పుడు 5000నుండి 6000ఓపి సేవలు నెలవారీ గా ఉండగా ఇన్ పెషేంట్ లు 500ఉండగా డెలివరి లు 40మాత్రమే జరిగేవి అని 2023లో కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ప్రతి నెల 100 డెలివరీ సేవలు అందుచున్నాయని అన్నారు .అలాగే ఓపి సేవలు తొమ్మిది నుంచి పదివేల వరకు ఆసుపత్రిలో అందిస్తున్నారని అన్నారు .7000 ఒక 100 పేషెంట్లకు సేవలందించడం జరిగిందని అక్టోబర్ నెలలోనే 108 మంది కి ఆసుపత్రిలో డెలివరీ సేవలు అందించార ని అన్నారు ఊపి సేవలు 10189 మందికి అందించారని ఇన్ పేషెంట్ గా అడ్మిట్ అయిన 1100 మందికి సేవలందించారని, గర్భవతులు బయట స్కానింగ్ లోకి వెళ్లకుండా ఆసుపత్రుడు ఉన్న 52 మందికి స్కానింగ్లు ఉచితంగా చేశానని గుర్తు చేశారు .230 మందికి తీసారని ఒక అక్టోబర్ నెలలోనే895 మంది డయాలసిస్ సేవలు వినియోగించుకున్నట్లు తెలిపారు .రక్త పరీక్షలు టీ హబ్ ద్వారా సుమారుగా 17వేల మందికి చేయడం జరిగిందని అన్నారు .ఇంకా మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో తాము ప్రభుత్వానికి విన్నవించామని అదేవిధంగా వైద్య సిబ్బందిని కూడా నియమించేలా సంబంధిత మంత్రి ఇతర ఉన్నతాధికారులతో నిరంతరం సంప్రదిస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్లపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ,పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ ,ఇతర కౌన్సిలర్లు రిజ్వాన్ పాషా, మేడిపల్లి శేఖర్ రెడ్డి, రహీం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



రైతులు చెరుకు సాగుకు ముందుకు రావాలి

- మండలం లో గాయత్రి షుగర్స్ అధికారుల సూచన- నాలుగు గ్రామాల్లో రైతులకు అవగాహనలో

- యూనిట్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ

జగిత్యాల

రైతులు వ్యవసాయంలో పంటల మార్పిడికి ప్రాధాన్యతనిస్తూ చెరుకు సాగు చేపట్టాలని గాయత్రి షుగర్స్ కామారెడ్డి యూనిట్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ సోమవారం సూచించారు. ఒకే రకమైన పంటను ఏటా సాగు చేయకుండా పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం ద్వారా వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, చెరుకు సాగు పట్ల రైతులు ఆసక్తి చూపించి సాగు విస్తీర్ణాన్ని పెంచాలన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి, మూలరాంపూర్, బర్దిపూర్, వేములకుర్తి గ్రామాల్లో గాయత్రి షుగర్స్ కామారెడ్డి యూనిట్ అధికారులు పర్యటించి రైతులకు చెరుకు సాగుపై అవగాహన కల్పించారు. గ్రామాల్లోని రైతులతో నేరుగా మాట్లాడి ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు విధానాలు, చెరుకు సాగుకు అనుకూలమైన పరిస్థితులపై వివరించారు. అధికారులు మాట్లాడుతూ వ్యవసాయంలో పంటల మార్పిడి ఎంతో ముఖ్యమని, వరుసగా ఒకే పంటను సాగు చేయడం కంటే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగులో ఎదురయ్యే సమస్యలను తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. చెరుకు పంట సాగు చేపట్టే రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని, సాగు ప్రారంభం నుంచి పంట కోత వరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చెరుకు సాగుకు సంబంధించిన పద్ధతులు, విత్తనం ఎంపిక, నాటే విధానం, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, కలుపు నివారణ, చీడపీడల నియంత్రణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పంటను ఆరోగ్యంగా పెంచేందుకు వ్యవసాయ నిపుణుల సూచనలు పాటించాలని తెలిపారు. సాగులో ఏవైనా సందేహాలు, సమస్యలు ఎదురైతే సంబంధిత ఫీల్డ్ అధికారులను సంప్రదించి తగిన సలహాలు పొందాలని సూచించారు.ప్రాంతంలోని రైతులు చెరుకు సాగు వైపు మొగ్గు చూపితే పంటల వైవిధ్యానికి అవకాశం ఏర్పడటంతో పాటు వ్యవసాయంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అధికారులు వివరించారు. రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టి అందుబాటులో ఉన్న వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం,కల్లెడ గంగాధర్,కానుగంటి లాస్య ప్రియ,సంఘం అమృత, ఉపసర్పంచ్ లు బర్మ మల్లయ్య, తెడ్డు రాజిరెడ్డి, బీంకర్ అఖిల్, నాయకులు దేశెట్టి రాజిరెడ్డి,విడిసీ చైర్మన్ ఎడిపెళ్ళి మురళి, అరె రమేష్, కోబ్బజి లక్ష్మీ నర్సయ్య,సున్నం రాజం ,గాయత్రి షుగర్స్ కామారెడ్డి యూనిట్ అసిస్టెంట్ మేనేజర్ వాసు, ఫీల్డ్ ఆఫీసర్లు లక్ష్మణ్, బోస్ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిలో అక్రమంగా గోదాం నిర్మాణాలు

- ప్రజావాణిలో కలెక్టర్కు గ్రామస్తుల ఫిర్యాదు



జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంతర్గాం శివారులో ప్రభుత్వరెవెన్యూ భూమి ఆక్రమణకు గురవుతోందని గ్రామస్తులు ఆరోపించారు. సర్వే నంబర్ 523లో 27 గుంటలు, 522లో 10 గుంటల ప్రభుత్వ భూమిని జగిత్యాలకు చెందిన కొండా లక్ష్మణ్ అనే వ్యక్తి ఆక్రమించి గోదాం నిర్మిస్తున్నట్లు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. గత నెల 12వ తేదీన ఇదే విషయం పై ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దీంతో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమగ్ర విచారణ చేపట్టి ఆక్రమణ ఆరోపణలపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. అధికారులు స్పందించకపోతే గ్రామంలో శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామస్తులంతా ఏకమై ఆక్రమణకు గురైన భూమిని విడిపించుకునేందుకు ప్రయత్నిస్తామని స్పష్టం చేశారు.

రోస్టర్ పాయింట్లు సవరించి మాలలకు న్యాయం చేయ్యాలి

- రోస్టర్ విధానంపై మాల సంఘాల నిరసన

- ఇబ్రహింపట్నం డిప్యూటీ తహసీల్దార్కు వినతి



జగిత్యాల

తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అనంతరం అమలవుతున్న రోస్టర్ విధానాన్ని పునఃసమీక్షించి, మాల సామాజిక వర్గానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాల మాల సంఘాల నాయకులు సోమవారం ఇబ్రహింపట్నం డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రోస్టర్ సవరణ కమిటీ నాయకులు రుద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత 100 పాయింట్ల రోస్టర్ విధానంలో గ్రూప్-3కు 22వ పాయింట్లో మొదటి అవకాశం కేటాయించడం వల్ల మాల నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. రోస్టర్ పాయింట్లను సవరించి అన్ని సామాజిక వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఇందులో భాగంగా మెట్ పల్లి పాత తాలూకా పరిధిలోని వివిధ మండలాల తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. నవంబర్ 15న కోరుట్లలో భారీ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం మండల అధ్యక్షుడు కారం ఇంద్రయ్య, ఉపాధ్యక్షులు రవి, విపుల్, కార్యదర్శి వినోద్, మెట్ పల్లి పాత తాలూకా నాయకులు రాజారెడ్డి, నర్సయ్య, శోభన్, మురళి, లక్ష్మణ్ వివిధ గ్రామాల మాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.